క్లుప్తంగా

సమస్యల పరిష్కారానికి కృషి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జిల్లా పాస్టర్ ఫెడరేషన్ ప్రతినిధులు

విజయనగరం టౌన్: జిల్లాలోని క్రైస్తవ సోదరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ఇందుకోసం ఈనెల 31న ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా పాస్టర్ల ఫెడరేషన్ అధ్యక్షుడు రెవరెండ్ ఎం.ఏసురత్నం తెలిపారు. ఈ మేరకు కేఎల్.పురంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో కార్యాలయం ఏర్పాటుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రైస్తవ సోదరులకు ప్రత్యేక కార్యాలయం ఉండడం వల్ల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారమయ్యేందుకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు ఈశ్వరరావు, అలజంగి రవికుమార్, దీవెనరాజు, తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాల సాగుతో భూసారం

- ప్రకృతి వ్యవసాయం రీజనల్ టెక్నికల్ అధికారి హేమసుందర్



నవధాన్యాల విత్తనాల కిట్‌లను రైతులకు అందజేస్తున్న హేమసుందర్

డెంకాడ: నవధాన్యాల సాగుతో భూమిలో జీవ వైవిధ్యం, కర్బన శాతం వృద్ధి చెంది భూసారం పెరుగుతుందని ప్రకృతి వ్యవసాయం ఉత్తర కోస్తా రీజనల్ టెక్నికల్ అధికారి హేమసుందర్ అన్నారు. మండలంలోని సింగవరం ఆర్‌బీకేలో రైతులకు నవధాన్యాల కిట్‌లను శనివారం పంపిణీ చేశారు. అలాగే గ్రామానికి చెందిన రైతు కె.రమణ సాగుచేస్తున్న మొక్కజొన్న పొలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ, నవధాన్యాల సాగు వల్ల ఎరువుల వినియోగం తగ్గుతుందని చెప్పారు. నవధాన్యాల విత్తనాల కిట్‌లను రైతుభరోసా కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచామన్నారు. కార్యక్రమంలో ఎంసీఏ గురుమూర్తి, పలువురు రైతులు పాల్గొన్నారు.


బైక్ ర్యాలీ విజయవంతం చేయండి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి

భోగాపురం: వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అధ్వర్యంలో ఈ నెల 29న మండలంలో నిర్వహించనున్న బైక్‌ర్యాలీనిన విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నందిగాంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, నాలుగేళ్ల కిందట ఇదేరోజు అధికారాన్ని దక్కించుకున్న వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం 99 శాతం ఎన్నికల హామీలను నెరవేర్చిందని తెలిపారు. పేదలను బలపరిస్తే సమాజం, ప్రాంతాలను బలపరిస్తే రాష్ట్రం బాగుటుందని జగనన్న నమ్మి ఆచరిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గరే మురళీమోహనరావు, దల్లి శ్రీనివాసరావు, బైరెడ్డి ఎర్రప్పలనారాయణ, రమణ, అప్పురభుక్త పైడినాయుడు, సుందర హరీష్, ఎం.నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో 'నాడు - నేడు' పనులు



మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి శాంతకుమారి, తదితరులు

పూసపాటిరేగ: 'నాడు – నేడు' పనులను సకాలంలో పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి ఎం.శాంతకుమారి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పాఠశాలల్లో ఫేజ్–2 కింద మంజూరైన పనులు పూర్తి చేసి నివేదికలు ఇవ్వాలని సర్వశిక్షాభియాన్ ఏఈని ఆదేశించారు. ఫేజ్–3 కింద మంజూరైన పనులు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. అనంతరం పీహెచ్‌సీలలో రోగులకు అందుతున్న సేవలపై వైద్యాధికారులు రాజ్‌కుమార్, రాజేష్‌వర్మలను అడిగి తెలుసుకున్నారు. నూతన అంగన్‌వాడీ కేంద్రాల భవనాలను త్వరగా పూర్తి చేయాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరిని ఆదేశించారు. ఆమెతో పాటు ఎంపీడీఓ జి.రామారావు, తహసీల్దార్ ఇ.భాస్కరరావు, ప్రజాప్రతినిధి మహంతి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు



లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

భోగాపురం: ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డితోనే పేదల సంక్షేమం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని నందిగాం గ్రామ పంచాయతీ పరిధిలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, సర్పంచ్ గరే మురళీమోహనరావుతో కలిసి శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అప్పలనాయుడు, తదితరులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ, ఇంతవరకు ఒక్కో కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరినదీ తెలియజేసే బుక్‌లెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో పథకాలు పొందాలంటే అనేక పైరవీలు చేయాల్సి వచ్చేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అర్హత ఉంటే చాలు ఇంటివద్దనే సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. ప్రభుత్వ సేవలు పొందేందుకు ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చారన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గుర్తించిన ప్రతి సమస్యనూ పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం పేదలకు.. పెత్తందారులకి మధ్య యుద్ధం జరుగుతందని.. కావాలనే టీడీపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సంక్షేమం, అభివృద్ధి నినాదాలతోనే రానున్న ఎన్నికలకు వెళ్తామన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో దాదాపు 98 శాతం అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందని, రానున్న ఎన్నికల్లో మరోసారి జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచఆచరు. కార్యక్రమంలో పడాల భాను, సుందర హరీష్, గరే సంజీబు, బైరెడ్డి ఎర్రప్పలనారాయణ, ఎం.నరసింహులు, అప్పురభుక్త పైడినాయుడు, దల్లి శ్రీనివాసరావు, ఎంపీడీఓ దాసరి బంగారయ్య, తహసీల్దార్ ఎస్.శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో మరో ఫుడ్ బ్యాంక్

- కొత్తపేట నీళ్ల ట్యాంక్ వద్ద నేడు ప్రారంభం
- డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి



రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రావణి

విజయనగరం: ఈనెల 28న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కొత్తపేట నీళ్ల ట్యాంక్ వద్ద ఆరో ఫుడ్ బ్యాంక్‌ను ప్రారంభించనున్నట్లు డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి అన్నారు. నగరంలోని పలు చోట్ల ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలను శనివారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. నగరంలోని కాకతీయ కల్యాణ మంటపం, కంటోన్మెంట్ పార్టీ కార్యాలయం, రోటరీ క్లబ్, సిటీ క్లబ్, రాజీవ్ క్రీడా ప్రాంగణం, కోలగట్ల నివాసం, శుభమస్తు కల్యాణ మంటపాలలో రక్తదాన శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామిపై అభిమానంతో పలువురు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. కోలగట్ల జన్మదినం నేపథ్యంలో ఆదివారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కోలగట్ల తమన్నశెట్టి, ఎస్‌వీవీ రాజేష్, ఆశపు వేణు, అల్లు చాణక్య, గుజ్జల నారాయణరావు, కడియాల రామకృష్ణ, కనకల నాగవల్లి, పట్నాన పైడిరాజు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ బీసీల పక్షపాతి



ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ, నియోజకవర్గ పరిశీలకుడు అంధవరపు సూరిబాబు, తదితరులు

- ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

భోగాపురం: బీసీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బీసీల పక్షపాతిగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, నెల్లిమర్ల నియోజకవర్గ పరిశీలకుడు అంధవరపు సూరిబాబు అన్నారు. మండలంలోని నందిగాంలో బీసీ కులాల తరపున సీఎం జగన్ మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఆయన చిత్రపటానికి శనివారం పాలాభిషే కం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మన రాష్ట్రంలో బ్రిటీష్ కాలంలో ఎస్సీ, ఎస్టీ కులాల గణన మాత్రమే జరిగిందని... బీసీ కుల గణన ఇంతవరకు జరగలేదని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఉన్న 139 బీసీ కులాలను దృష్టిలో పెట్టుకుని కులగణన జరిపేందుకు ఆరుగురు ఐఏఎస్ అధికారులతో కమిటీ ఏర్పాటు చేశారని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన ఘతన జగనన్నకు దక్కుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, మత్స్యశాఖ డైరెక్టర్ ఎం.నరసింహులు, బైరెడ్డి ఎర్రప్పలనారాయణ, పడాల భాను, సుందరహరీష్, సర్పంచ్ గరే మురళీ మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

29న భారీ ద్విచక్ర వాహన ర్యాలీ

- వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు

విజయనగరం: నాలుగేళ్ల వైఎస్సార్‌సీపీ సంక్షేమ పాలనకు మద్దతుగా, మా నమ్మకం నువ్వే జగన్ నినాదంతో ఈనెల 29న నగరంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ చేపట్టనున్నట్లు వైఎస్సార్‌సీపీ విజయనగరం నియోజకవర్గ నాయకులు తెలిపారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నివాసరం వద్ద శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ మామిడి అప్పలనాయుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు, నగర జోనల్ ఇన్‌చార్జ్‌లు బొద్దాన అప్పారావు, డాక్టర్ వీఎస్ ప్రసాద్, తదితరులు మాట్లాడుతూ, ఆ రోజు ఉదయం 9 గంటలకు కోలగట్ల నివాసం నుంచి ద్విచక్ర వాహన ర్యాలీ ప్రారంభమై, సీఎంఆర్ సమీపంలోని వైఎస్సార్ సర్కిల్ వరకు కొనసాగుతుందన్నారు. పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.

కృతజ్ఞతలు

ఈ నెల 28న కోలగట్ల వీరభద్రస్వామి జన్మదినోత్సవాన్ని పండగ వాతావరణంలో, పూర్తిగా సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తున్నామని నాయకులు తెలిపారు. కోలగట్ల అంటే ఒక నమ్మకం, భరోసా అని కొనియాడారు. శనివారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో 1,030 మంది రక్తదాన చేయడం గొప్ప విషయమన్నారు. అలాగే ఆదివారం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జ్‌లు తమన్న శెట్టి, ఎస్వీవీ రాజేష్, ఎస్.బంగారునాయుడు, దుబే, తవిటిరాజు, బోడసింగి ఈశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యుడు కెల్ల శ్రీను, యువజన విభాగం నాయకులు సుధీర్ అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర వైద్యంపై అవగాహన తప్పనిసరి

- ట్రాఫిక్ డీఎస్పీ డి. విశ్వనాథ్



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎస్పీ విశ్వనాథ్

విజయనగరం ఫోర్ట్: ప్రమాద బాధితులను కాపాడే అత్యవసర వైద్యంపై ప్రతిఒక్కరూ అవగాహన ఏర్పరచుకోవాలని ట్రాఫిక్ డీఎస్పీ డి.విశ్వనాథ్ తెలిపారు. ఎమర్జెన్సీ మెడిసిన్ దినోత్సవం సందర్భంగా తిరుమల మెడికవర్ ఆస్పత్రి వైద్యులు శనివారం స్థానిక కోట వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల వల్ల ఎక్కువ మరణాలు జరుగుతున్నాయన్నారు. సీట్‌బెల్ట్ పెట్టుకోకపోవడం, అధిక వేగం, మైనర్లు వాహనాలు నడపడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో తిరుమల మెడికవర్ సెంటర్ హెడ్ పద్మకుమార్, డాక్టర్ పీఎస్‌వీ రామారావు, డాక్టర్ మహేష్, డాక్టర్ శివవరప్రసాద్, డాక్టర్ వెంకటేష్, ఏఓ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించండి



ప్లకార్డులతో వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

విజయనగరం క్రైమ్: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ డీఎస్పీ డి. విశ్వనాథ్ అన్నారు. పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లలో వాహనదారులకు హెల్మెట్ ధారణపై శనివారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హెల్మెట్ ధరించి వాహనాలను నడపడం వల్ల ప్రమాదవశాత్తూ రోడ్డు ప్రమాదాలకు గురైనప్పటికీ ప్రాణాపాయం ఉండదన్నారు. అనంతరం ప్లకార్డులతో అవగాహన కల్పించారు. అలాగే హెల్మెట్ ధరించి వాహనం నడుపుతామని వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సైలు లోవరాజు, రాజు, ఏఎస్సై నాగాదిత్య, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హెల్మెట్ ధారణపై అవగాహన

విజయనగరం క్రైమ్: ఎస్పీ ఎం.దీపిక ఆదేశాల మేరకు వన్‌టౌన్ సీఐ బి.వెంకటరావు ఆధ్వర్యంలో సిబ్బంది గంటస్తంభం వద్ద ప్రజలకు హెల్మెట్ ధారణపై శనివారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై అశోక్‌కుమార్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా టూటౌన్ పరిధిలో స్థానిక కొత్తపేట ప్రధాన రహదారిపై టూటౌన్ సీఐ సీహెచ్.లక్ష్మణరావు వాహనదారులకు అవగాహన కల్పించారు. అలాగే విజయనగరం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో స్థానిక వీటీ అగ్రహారం కూడలి వద్ద రూరల్ సీఐ టీవీ తిరుపతిరావు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

జూలై నెలాఖరులోగా నిర్మాణాలు పూర్తి కావాలి

- ప్రత్యేకాధికారి ఎస్‌వీ రమణమూర్తి



లబ్ధిదారులతో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి రమణమూర్తి

నెల్లిమర్ల రూరల్: జగనన్న ఇళ్ల నిర్మాణాలను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని మండల ప్రత్యేకాధికారి ఎస్‌వీ రమణమూర్తి అన్నారు. మండలంలోని కొండవెలగాడలో శనివారం ఆయన పర్యటించి జగనన్న ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జూలై నెలాఖరులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఇప్పటికే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారులకు నోటీసులు జారీ చేస్తామని, అప్పటికీ ప్రారంభించకపోతే ఇళ్లు రద్దు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గిరిబాల, హౌసింగ్ డీఈఈ మురళీమోహన్, ఏఈ పవన్ పాల్గొన్నారు.

45 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలు

విజయనగరం టౌన్: సెంట్రల్ సంస్కృత విశ్వవిద్యాలయం, న్యూఢిల్లీ అందిస్తున్న మెరిట్ స్కాలర్‌షిప్‌లకు 45 మంది విద్యార్థులు ఎంపికైనట్లు మహరాజా ప్రభుత్వ సంస్కృత కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పి. గౌరీశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు, సంస్కృత భాషలు ప్రధానాంశంగా అభ్యసిస్తున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకే ఉపకార వేతనాలు మంజూరు చేశాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

31న పీడీఎఫ్ బియ్యం వేలం

విజయనగరం రూరల్: నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తూ అధికారుల తనిఖీల్లో పట్టుబడిన పీడీఎఫ్ బియ్యాన్ని ఈ నెల 31న పట్టణ పరిధిలోని దాసన్నపేట ఎంఎస్ఎస్ పాయింట్ వద్ద వేలం వేయనున్నట్లు తహసీల్దార్ చింతా బంగార్రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 546 క్వింటాళ్ల బియ్యాన్ని వేలం వేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు రూ. 5 వేలు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవచ్చన్నారు. వివరాలకు విజయనగరం పౌర సరఫరాల అధికారిని సంప్రదించాలన్నారు.

నడకతో ఆరోగ్యం

శృంగవరపుకోట: క్రమం తప్పని నడకతో చక్కని ఆరోగ్యం సొంతమవుతుందని వాకర్స్ క్లబ్ గవర్నర్ కర్రోతు సత్యం అన్నారు. స్థానిక పుణ్యగిరి వాకర్స్ క్లబ్ ప్రాంగణంలో క్లబ్ అధ్యక్షుడు బుగత వెంకటేశ్వరరావు అధ్యక్షతన శనివారం నిర్వహించిన సమావేశంలో వాకర్స్ డీజీ సత్యం మాట్లాడుతూ రోజూ నడకతో పాటు వ్యాయామం చేయాలన్నారు. క్లబ్‌ల ద్వారా చేపట్టే సేవా కార్యక్రమాలను వాట్సప్‌లో పోస్టు చేయాలని, కొత్త క్లబ్‌లు ఏర్పాటు చేసి వాటి ద్వారా సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని సూచించారు. ఇంటర్నేషనల్ క్లబ్‌లో మహాత్మాగాంధీ ఫెలోషిప్ తీసుకోవాలని, తద్వారా ఇంటర్నేషనల్ క్లబ్ చేసే కార్యక్రమాలు తెలుసుకునే వీలుందని, వాటిలో పాల్గొనే అవకాశం ఉంటుందని చెప్పారు. క్లబ్ సభ్యులు అవయవదానం చేసేందుకు ముందు కు రావాలని పిలుపు నిచ్చారు. డిప్యూటీ గవర్నర్ ఈ.విజయ్‌కుమార్, రీజియన్ కౌన్సిలర్ కె.ఎర్నాయుడు, కేబినెట్ ట్రెజరర్ కె.వి.రమణమూర్తి, సెక్రటరీ టి.చిరంజీవిరావు తదితరులు ఎస్.కోట వాకర్స్ క్లబ్ సేవలను కొనియాడారు. అనంతరం ఎస్.కోట క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావును సన్మానించారు.

నేత్ర, అవయవదానానికి అంగీకారం

చీపురుపల్లి రూరల్(గరివిడి): వారంతా వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ వేతనదారులు... ఉన్నత చదువులు చదువుకోపోయినా ఉన్నతంగా ఆలోచించారు. స్వచ్ఛందంగా నేత్ర, అవయవదానం చేసేందుకు ముందుకు వచ్చి పలువురికి ఆదర్శంగా నిలిచారు. గరివిడి మండలం గదబవ లస గ్రామానికి చెందిన 90 మంది నేత్ర, అవయవ దానానికి అంగీకారం తెలిపారు. మానవీయతా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు బి.వి.గోవిందరాజులు గదబవలసలో ఉపాధి వేతనదారులకు నేత్ర, అవయవదానంపై శనివారం అవగాహన కల్పించారు.

సేవలకు సత్కారం



డెంకాడ : సన్మానం పొందిన వలంటీర్లతో ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎసార్‌సీపీ నాయకులు



పూసపాటిరేగ: చౌడువాడలో వలంటీర్లను సన్మానిస్తున్న ఎంపీడీఓ రామారావు, తదితరులు

డెంకాడ: ప్రజలకు సేవలు అందించే వలంటీర్లకు ప్రజల నుంచి, ప్రభుత్వం నుంచి అభినందనలు, సత్కారాలు దక్కుతాయని ఎంపీపీ బంటుపల్లి వాసుదేవరావు అన్నారు. మండలంలోని రఘుమండ సచివాలయం వద్ద రఘుమండ, వెదుళ్లవలస, అమకాం పంచాయతీలకు చెందిన వలంటీర్లను సేవావజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డులతో సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మునాయుడు, సర్పంచ్ గూడేల విష్ణు, సచివాలయ ఉద్యోగులు, వైఎస్సార్ సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల పాతకీలకం...

పూసపాటిరేగ: సంక్షేమ పథకాల అమలులో వలంటీర్లదే కీలకపాత్ర అని ఎంపీడీఓ జి.రామారావు అన్నారు. చింతపల్లి–1, చింతపల్లి–2, చౌడువాడ సచివాలయాల్లో వలంటీర్లను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు వలంటీర్లు ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈఓపీఆర్‌డీ శ్రీనివాసరావు, మహంతి శ్రీనివాసరావు, మొంగం నాగబాబు, కొయ్య ఎల్లన్నరెడ్డి పాల్గొన్నారు.